జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 15 | నవంబర్ | 2026 ◆ పేజీలు : 9

రైతుల సమక్షంలో భూముల రీసర్వే చేయాలి

›» జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

›» వేములవాడ రూరల్ మండలం జయవరంలో భూముల రీ సర్వే పరిశీలన



వేములవాడ, నవంబర్, 14: ప్రజాజ్యోతి. వేములవాడ రూరల్ మండలం జయవరంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రోవర్ యంత్రాలు, డిజిటల్ పరికరాల ద్వారా సర్వే చేస్తుండగా, పరిశీలించి..సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జీపీఓలు, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ శాఖ అధికారులు భూముల రీ సర్వే పై గ్రామంలో రైతులకు సమాచారం అందించాలని సూచించారు. భూముల రీ సర్వేపై అవగాహన

మిగతా 2 లో...



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్, నవంబర్ 14: (ప్రజాజ్యోతి) అర్హులైన పేదలందరికీ పింఛన్లు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, చేనేత, గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులో గల ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 286 మందితోపాటు మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు చెందిన 755 మంది లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ.. గతంలో పింఛన్ల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూసిన అర్హులకు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తున్నామని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణం, మండల పరిధిలో కలిపి మొత్తం 1,041 నూతన పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో 755 మందికి, పట్టణ పరిధిలో 286 మందికి పింఛన్లు మంజూరైనట్లు వివరించారు.మండల పరిధిలో మంజూరైన పింఛన్లలో 410 మంది వికలాంగులు, 155 మంది ఒంటరి మహిళలు, 130 మంది వితంతువులు,

మిగతా 2 లో...

పింఛన్ల మంజూరులో పెద్దపల్లికి పెద్దపీట!



- నియోజకవర్గానికి 5,124 కొత్త పింఛన్లు మంజూరు
- జిల్లా మొత్తంలో 48 శాతం వాటా ఇక్కడికే
- ఈ నెల 19 నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ
- ♦ అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం.. ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 14, ప్రజాజ్యోతి: నూతన పింఛన్ల మంజూరులో పెద్దపల్లి నియోజకవర్గం గణనీయమైన వాటా దక్కించుకుంది. జిల్లా వ్యాప్తంగా 11 వేలకుపైగా కొత్త పింఛన్లు మంజూరు కాగా, అందులో ఏకంగా 5,124 పింఛన్లు పెద్దపల్లి నియోజకవర్గానికే రావడం విశేషం. మొత్తం మంజూరులో 48 శాతం వాటా నియోజకవర్గానికి దక్కినట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వెల్లడించారు. ఈ నెల 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా లబ్ధిదారుల ఖాతాల్లో పింఛన్ నగదు జమ కానుందని తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 768 మంది, పెద్దపల్లి మండలానికి చెందిన 1,114 మంది నూతన పింఛన్ లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం

మిగతా 2 లో...

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలి

- ప్రణాళిక ప్రకారం ఒక్కో పనికి గడువు విధించి .. ముందుకు వెళ్లాలి
- పనులకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను మరింత పెంచాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై సమీక్ష, క్షేత్రస్థాయిలో పరిశీలించిన దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వేములవాడ, నవంబర్, 14: ప్రజాజ్యోతి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వేములవాడ

మిగతా 2 లో...

ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం

24గంటలోనే రైతుల ఖాతాలో నగదు జమా

ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండల పరిధిలో రైతుల సంక్షేమం,వారి పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి.శనివారం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తన సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి అంతర్గాం మండలంలోని పెద్దంపేట, గోలివాడ, ముర్మూర్,



ఎల్లంపల్లి, బ్రాహ్మణపల్లి, ఆకనపల్లి, పొట్యాల, ఈసంపేట, ఎక్లాస్ పూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతుగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని రైతులకు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని రైతుల పండించిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలో

మిగతా 2 లో...

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

48 మంది గీత కార్మికులు, 12 మంది చేనేత కార్మికులు ఉన్నారని తెలిపారు. అలాగే మున్సిపల్ పరిధిలో 57 మంది వికలాంగులు, 17 మంది ఒంటరి మహిళలు, 158 మంది వితంతువులు, 20 మంది గీత కార్మికులు, నలుగురు చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అర్హులను గుర్తించడంతో పేదలకు మేలు జరిగిందన్నారు.



ఈ నెల 19న ఖాతాల్లో నగదు జమ

పింఛన్ మంజూరు ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులందరి బ్యాంకు ఖాతాల్లో ఈ నెల 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పింఛన్ నగదు జమ అవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వివిధ కారణాలతో పింఛన్లకు తిరస్కరణకు గురైన వారిలో అర్హులను మరోసారి పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. చిన్నచిన్న సాంకేతిక కారణాలతో పింఛన్లు రానివారు ఆందోళన చెందవద్దని, రీ సర్వే ద్వారా అర్హులను గుర్తించి పింఛన్లు అందించే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు.

త్వరలో వృద్ధులకు కొత్త పింఛన్లు

గ్రామాల్లో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు కూడా త్వరలో శుభవార్త అందిస్తామని తెలిపారు. వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల నుంచి కొత్త ప్రక్రియ ప్రారంభించి మూడు, నాలుగు నెలల్లో ప్రతి గ్రామంలో అర్హులైన వృద్ధులందరికీ పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రస్తుతం అందిస్తున్న రూ.2 వేల పింఛన్ మొత్తాన్ని భవిష్యత్తులో మరింత పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందన్నారు. సహజ మరణానికి సైతం రూ.5 లక్షల బీమా అందించే దిశగా రూ.3 వేల కోట్లతో ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని వివరించారు.

రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి 24 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. సాగునీటి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌తో కలిసి కృషి చేసి నాలుగు నియోజకవర్గాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నామని, పంటలు ఎండిపోకుండా కాపాడగలిగామని చెప్పారు. విద్యుత్ సంక్షోభం లేదని, రైతులకు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

పేదల సొంతింటి కల సాకారం

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తూ సొంతింటి కలను సాకారం చేస్తున్నామని తెలిపారు. సుల్తానాబాద్ మండలానికి మొదటి విడతలో మంజూరైన ఇళ్లలో దాదాపు 800 మంది లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించి ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడంతోపాటు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లిస్తూనే సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఆశించిన స్థాయిలో సంక్షేమం అందలేదని విమర్శించారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులతో కలిసి పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, డీఆర్డీఏ పీడీ రవీందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్, సింగిల్ విండో చైర్మన్లు చిలుక సతీష్, అనెడి భాస్కర్‌రెడ్డి, కల్లేపల్లి జానీ, మురళీధర్‌రావు, శ్రీగిరి శ్రీనివాస్‌రావు, పట్టణ అధ్యక్షుడు అబ్బయ్యగౌడ్, ధనాయక్ దామోదర్‌రావు, ఎంపీడీవో దివ్య దర్శన్‌రావు, మున్సిపల్ కమిషనర్ టి.రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండలంలోని గ్రామాల సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులపై భీమేశ్వర స్వామి ఆలయ గెస్ట్ హౌస్ లో శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆర్కిటెక్ట్, ధార్మిక సలహాదారుతో కలిసి .. సమీక్ష సమావేశం నిర్వహించి.. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులపై ఆరా తీశారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను దేవాదాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బీ సీఈ, ఆర్కిటెక్ట్, ధార్మిక సలహాదారు, స్థపతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనుల్లో ప్రతి దానికి గడువు విధించి.. పూర్తి చేస్తూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. పనులకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, స్థపతులు జయేంద్రన్, గణేష్, స్ట్రక్చర్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ జయంత్ తదితరులు ఉన్నారు.

దాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి...)

నగదు జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వడ్లకు మద్దతు ధరలు తో పాటు క్వింటలకు రూ.500 బోనస్ ఇస్తునట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎల్ వినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని, వరి సాగుకు బదులుగా మొక్క జొన్న శనగ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు అండగా ఉంటూ వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల సమక్షంలో భూముల రీసర్వే చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కల్పించాలని సూచించారు. రైతుల సమక్షంలో భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. వారి భూముల వివరాలు తెలియజేసి సంతకాలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ, రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు సమన్వయంతో సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల మంజూరులో పెద్దపల్లికి పెద్దపీట!

(మొదటి పేజీ తరువాయి...)



అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు, మహిళలు, చేనేత, గీత కార్మికులు తదితర వృత్తిదారుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హత ఉన్నప్పటికీ చిన్నచిన్న సాంకేతిక కారణాలతో రెండు నుంచి మూడు శాతం మందికి పింఛన్లు మంజూరు కాలేదని, వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. లోపాలను సరిదిద్ది భవిష్యత్తులో వారికి కూడా పింఛన్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు వచ్చే ఏప్రిల్ నుంచి కొత్త ప్రక్రియ ప్రారంభించి, 34 నెలల వ్యవధిలో అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తామని తెలిపారు. నియోజకవర్గానికి మొదటి విడతలో మంజూరైన 3,500 ఇందిరమ్మ ఇళ్లలో దాదాపు 2,700 మంది లబ్ధిదారులు ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నారని, పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, తహసీల్దార్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

శ్రీభీమేశ్వరస్వామిఆలయంలోవైభవంగా సామూహికకార్తీక దీపోత్సవం



వేములవాడ,నవంబర్,14:ప్రజాజ్యోతి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో భాగంగా, ఐదవ రోజు వేడుకలను ఆలయ ఏఈఓ శ్రీమతి జయకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నవంబర్ 10వ తేదీ నుండి డిసెంబర్ 8వ తేదీ వరకు కొనసాగనున్న ఈ పవిత్ర కార్తీక మాస పర్వదినాల సందర్భంగా, ప్రతిరోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటలవరకు సుహాసినుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ వేడుకల్లో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం

- దీపాల వెలుగులతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో



ఎల్లారెడ్డిపేట నవంబర్ 14 (ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామానికి చెందిన మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి దంపతులు ఆకాశ దీపాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను పరామర్శించిన వేములవాడ డాక్టర్ల బృందం, 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల మమత–అజయ్

వేములవాడ, నవంబర్,14: ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను వేములవాడకు చెందిన డాక్టర్ల బృందం, 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల మమత–అజయ్ పరామర్శించారు. అలాగే వేములవాడ పట్టణ మున్నూరుకాపు కుల సంఘం గౌరవ అధ్యక్షులు నామాల పోచెట్టి, అధ్యక్షులు కోయినేని బాలయ్య ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆశీస్సులు ఆయనకు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నామాల ప్రదీప్, డాక్టర్ కోయినేని రాజేందర్, డాక్టర్ పరశురాం, డాక్టర్ సందీప్ రెడ్డి, డాక్టర్ ఆనంద్ రెడ్డి, డాక్టర్ మురళీధర్ రావు, ఆకుల వేణు, 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల మమత–అజయ్, మున్నూరుకాపు కుల సంఘం గౌరవ అధ్యక్షులు నామాల పోచెట్టి, అధ్యక్షులు కోయినేని బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆరు దశాబ్దాల తర్వాత నిజరూప దర్శన మహాభాగ్యం

- ఆర్జిత సేవలు రద్దు
- దర్శనానికి బాలాలయం ఏర్పాటు
- చందనోత్సవ ఏర్పాట్లు పూర్తి
- ఆలయ కార్య నిర్వహణ అధికారి అంజనారెడ్డి







మల్యాల,నవంబర్ 14, ప్రజా జ్యోతి : ఆరు దశాబ్దాల తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామి నిజరూప దర్శన మహాభాగ్యం భక్తులకు దక్కనుంది. గత 60 సంవత్సరాల నుండి కొండగట్టు ఆంజనేయస్వామి మూలవిరాట్ కు చందనాన్ని పూస్తూ వస్తున్న తరుణంలో ఆ చందనాన్ని తొలగించడానికి ఆలయ అధికారులు వేద పండితుల ఆధ్వర్యంలో ముహూర్తాన్ని ఖరారు చేశారు. స్వామివారికి చందనోత్సవం మహా సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహించే బోయే వివరాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజనా రెడ్డిమీడియా సమావేశంలో వెల్లడించారు.

›» ఆర్జిత సేవలు రద్దు

స్వామివారికి చందనోత్సవం ఆలయం మహా సంప్రోక్షణ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని భక్తుల సౌకర్యార్థము నేటి నుంచి అనగా 15 నవంబర్ 2026 నుండి 20 నవంబర్ 2026 వరకు దేవస్థానంలో నిర్వహించబడే అన్ని ఆర్జిత సేవలను రద్దీని తగ్గించడానికి వాహన పూజలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు.

›» దర్శనానికి బాలాలయం ఏర్పాటు

చందనోత్సవం సందర్భంగా స్వామి వారి మూలవిరాట్ దర్శనం భక్తులకు అందుబాటులో ఉండదని, దీనికోసం ప్రత్యేకంగా చెక్కతో చేయించబడిన మూలవిరాట్ ప్రతిరూపం భక్తుల దర్శనార్థం బాలాలయం ఏర్పాటుచేసి అక్కడ దర్శన సౌకర్యం కల్పించబడుతుందని ఆయన తెలిపారు. వివిపి దర్శనాలు తాత్కాలికంగా నిలిపి వేయబడతాయని సిఫార్సు లేఖలను పరిగణలోకి తీసుకునే పరిస్థితి లేదని దీనికి భక్తులు సహకరించాలని ఆయన కోరారు. తిరిగి 21 నవంబర్ 2026 నుండి అన్ని ఆర్జిత సేవలు, వాహన పూజలు యధావిధిగా కొనసాగుతాయని,స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పించబడుతుందని ఆయన తెలిపారు తెలిపారు. వివిధ నదుల నుండి తీసుకువచ్చిన నీరుతో ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసి తేది 29 నవంబర్ 2026 రోజున చందనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో అంజన రెడ్డి తెలిపారు.

›» చందనోత్సవ ఏర్పాట్లు పూర్తి

ఈ యొక్క మహా కార్యక్రమానికి భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ ఈవో అంజన రెడ్డి తెలిపారు. ఇప్పటికే పెయింటింగ్ పనులు పూర్తికాగా, ఆలయం పై ఉన్న కలిశాల పూజకు కలపతో ఆలయ ముఖ ద్వారం వద్ద మెట్ల ఏర్పాటు పూర్తయినట్లు తెలిపారు. మహా సంప్రోక్షణకు నది జలాలను శాస్త్రోక్తంగా తీసుకొచ్చి భద్ర పరిచినట్లు ఆయన తెలిపారు. దాదాపు 20 లక్షల అంచనా వ్యయంతో ఈ కార్యక్రమంలోని పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చందనోత్సవ ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమానికి దాదాపుగా రోజుకు 80 వేయ్యి ల నుండి లక్ష మంది భక్తులు హాజరు అయ్యే అవకాశం ఉన్నట్లు దానికి తగినట్లు త్రాగునీరు, క్యూ లైన్ ఏర్పాటు, లడ్డు పులిహోర ప్రసాద తయారీ, నిర్వహణ కౌంటర్ల ఏర్పాటు పూర్తయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ గత వారం రోజుల క్రితమే సమావేశంలో తగు సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచనలతో ఇట్టి కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు ఎంపీలను ,ఎమ్మెల్యేలను, సంబంధిత అధికారులను, పుర ప్రముఖులను ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు.

ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



బీర్ పూర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ ఘాట్ రోడ్డుపై ఉన్న ప్రసిద్ధ గుట్ట హనుమాన్ ఆలయం ఎదుట శనివారం నూతన ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. నర్సింహులపల్లి గ్రామానికి చెందిన గుమ్ముల శివకుమార్ – మౌనిక దంపతులు తమ మనసులోని కోరికలు నెరవేరిన సందర్భంగా మొక్కుబడిగా ఈ విగ్రహాన్ని ఆలయానికి వితరణగా అందజేశారు. పూజారి మధు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో దాతలు గుమ్ముల శివకుమార్, మౌనిక దంపతులతో పాటు మెకానిక్ సత్యం, శారద, రవి, మెకానిక్ గణేష్, సాయి చందు, ఆలయ పూజారి మధు, సురేఖ, రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విగ్రహాన్ని అందించిన శివకుమార్ దంపతులను పలువురు అభినందించారు.

తుంగూరులో వైభవంగా 11వ నాద ఏక్కాహం



బీర్ పూర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామ శివాలయంలో శనివారం 11వ నాద ఏక్కాహం (అఖండ భజన యజ్ఞ కార్యక్రమం) భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. చెన్నూర్‌కు చెందిన రిటైర్డ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చిలువేరు విజయలక్ష్మి – శంకర్‌దాస్ కుటుంబ సభ్యులు, తుంగూరు శివాలయ భక్తబృందం సహకారంతో ఈ వేడుకను నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం 10:45 గంటలకు ప్రారంభమైన ఈ అఖండ భజన కార్యక్రమం ఆదివారం ఉదయం 10:45 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగనుంది. చెన్నూర్ స్ఫూర్తిదాత శ్రీరాంబట్ల శంకరయ్య శర్మ ఆశీస్సులతో జరుగుతున్న ఈ వేడుకలో శివాలయ ధర్మకర్త అర్నకోట విజయలక్ష్మి – రాజగోపాల్ రావు, ఉపసర్పంచ్ శీలం లింగంగౌడ్, మాజీ ఉపసర్పంచ్ దోసారపు బుచ్చన్నగౌడ్, భజన నిర్వాహకులు పొన్నం లచ్చగౌడ్ పాల్గొన్నారు. కాగజ్‌నగర్, జన్నారం, నిర్మల్, గోలేటి, ధర్మారం ప్రాంతాలకు చెందిన ప్రముఖ భజన గాయకులు, కళాకారుల కీర్తనలతో ఆలయ ప్రాంగణం మార్మోగుతోంది. భక్తులందరూ తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

రెండు గ్రామాల్లో వరి పంట కోత ప్రయోగాలు

- ఎకరాకు దిగుబడి అంచనాల నమోదు



మేడిపల్లి,నవంబర్ 14 ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని పొరుమల్ల, కట్లకుంట గ్రామాల్లో గణాంక శాఖ ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. గణాంక అధికారి ఉమారాణి పర్యవేక్షణలో మండల ప్రణాళిక, గణాంక అధికారి (ఎంపి ఎస్ ఓ) సంపత్ గౌడ్ క్షేత్రస్థాయిలో ఈ ప్రయోగాలను చేపట్టారు.

›» పొరుమల్లలో 38.91 క్వింటాళ్ల దిగుబడి అంచనా

పొరుమల్ల గ్రామానికి చెందిన రైతు మాదం మహేష్ సాగు చేసిన కునారం రకం వరి పంటలో 5 మీటర్ల × 5 మీటర్ల విస్తీర్ణంలో కోత ప్రయోగం నిర్వహించగా 24.03 కిలోల ధాన్యం దిగుబడి నమోదైంది. దీని ఆధారంగా ఎకరాకు 3,890.84 కిలోలు (38.91 క్వింటాళ్లు) దిగుబడి వస్తుందని అంచనా వేశారు.

›» కట్లకుంటలో 21.22 క్వింటాళ్ల దిగుబడి అంచనా

కట్లకుంట గ్రామానికి చెందిన రైతు నోముల లక్ష్మారెడ్డి సాగు చేసిన హెచ్ఎంటీ రకం వరి పంటలో నిర్వహించిన కోత ప్రయోగంలో 13.110 కిలోల ధాన్యం దిగుబడి నమోదైంది. దీని ప్రకారం ఎకరాకు 2,122.17 కిలోలు (21.22 క్వింటాళ్లు) దిగుబడి వస్తుందని అంచనా వేశారు.వివిధ రకాల వరి పంటల దిగుబడి వివరాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, ప్రభుత్వానికి వ్యవసాయ గణాంక సమాచారాన్ని అందించడమే ఈ పంట కోత ప్రయోగాల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

పారమిత విద్యాసంస్థలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కరీంనగర్ టౌన్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి) స్థానిక నగరంలోని విద్యాసంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రాంగణాలు విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళకళలాడాయి. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు, వారిలో ఆనందోత్సాహాలను నింపే లక్ష్యంతో పాఠశాలల ప్రాంగణాల్లో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఫుడ్ ఫెస్టివల్, క్విజ్ పోటీలు, వివిధ రకాల వినోదభరిత మైన ఆటలు, సరదా కార్యక్రమాలు నిర్వహించారు. ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమకు ఇష్టమైన ఆహార పదార్థాలను ఆస్వాదించారు.క్విజ్ పోటీల ద్వారా తమ జ్ఞానాన్ని ప్రదర్శించగా, ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, రాకేశ్, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, శ్రీకర్, గోపీకృష్ణ, సమన్వయ కర్తలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు





కోరుట్ల,నవంబర్ 14 ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామ శివారులో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.కోరుట్ల నుంచి మాదాపూర్‌కు బైక్‌పై వెళ్తున్న దొంకేశ్వరి ప్రశాంత్ (24), గడ్డం నవీన్‌ల వాహనాన్ని ఎదురుగా వచ్చిన బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రశాంత్ అక్కడిక్కడే మృతి చెందగా, నవీన్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని ఆస్పత్రికి తరలించారు. సమీపంలోని పొలాల్లో వరి కొయ్యలు కాల్చడంతో ఏర్పడిన పొగ రహదారిని కమ్ముకోవడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనం కనిపించక ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఘటనతో మాదాపూర్‌లో విషాదం నెలకొంది.

గీత విద్యాలయంలో బాలల దినోత్సవం



చొప్పదండి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): చొప్పదండి లోని గీత విద్యాలయం లో శనివారం పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినో త్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వ యం పరిపాలన దినోత్సవం కూడా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యా యులుగా మారి వారి తోటి పిల్లలకు బోధించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచే సిన కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం విద్యార్థులకు బహుమతులు ప్రధా నం చేశారు. నవంబర్ 14 ప్రాముఖ్యత గురించి పాఠశాల డైరెక్టర్ లింగారావు వివరిస్తూ నేటి బాలలే రేపటి పౌరులు చాచా నెహ్రూ నినాదమని అన్నారు. క్రమ శిక్షణతో, నిబద్ధతో కష్టపడి చదువుకొని భవిష్యత్తులో భారత దేశ భావి భారత పౌరులుగా మారి దేశాన్ని ముందుకు నడిపించాలని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మున్సిపల్ చైర్మన్ పరామర్శ



జమ్మికుంట, నవంబర్ 14 ప్రజాజ్యోతి జమ్మి కుంట పట్టణంలోని 7వ వార్డుదుర్గాకాలనీకి చెందిన బీజేపీ నాయ కుడు గాండ్ల సంపత్ శని వారం తెల్లవారుజామున తన నివాసంలో నిద్రలోనే గుండెపోటుతో ఆకస్మి కంగా మృతి చెందారు. ఎలాంటి అనారోగ్య సూచనలు లేకుండా ఆయన మర ణించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిం చారు. సంపత్ మృతితో దుర్గాకాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ 7వ వార్డులోని గాండ్ల సంపత్ నివాసానికి చేరుకుని, ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన యాట్ల అశోక్ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికిపూలమాల వేసినివాళులర్పించారు.బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు యాట్ల సునీత అశోక్, ఫిరోజ్, పొన గంటి రాము, స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం.. విద్యార్థులకు పుస్తకాలు, ప్యాడ్ల పంపిణీ



కరీంనగర్ రూరల్,నవంబర్ 14, (ప్రజాజ్యోతి): శనివారం బాలల దినోత్సవాన్ని పురస్క రించుకొని కరీంనగర్ మున్సిపల్ కా ర్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ శాతవాహన పా ఠశాల లో విద్యార్థులకు పుస్తకా లు,ప్యాడ్లను బహూకరిం చారు. విద్యార్థులను చదువులో ప్రోత్సహించా లనే ఉద్దేశంతో గాదె శివరాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలే దేశ భవిష్యత్తు అని,ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఆర్థి కంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యాపరంగా ప్రోత్సాహం అందించ డం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.విద్యార్థుల్లో చదువుపై ఆస క్తిని పెంపొందించడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీ సేందు కు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో సాయిని తిరుపతి,మురళి తదితరులు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై పోలీసుల ప్రత్యేక డ్రైవ్

- నంది చౌరస్తా వద్ద తనిఖీలు
- 50 ద్విచక్ర వాహనాలు సీజ్
- నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవు
- కోరుట్ల సీఐ తిరుపతి





కోరుట్ల, నవంబర్ 14 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలో నంబర్ ప్లేట్లు లే కుండా రోడ్లపై తిరుగుతున్న వాహనా లపై పోలీసులు ప్రత్యేక దృష్టిసారించా రు. ఇందులో భాగంగా కోరుట్ల పట్ట ణంలోని నంది చౌరస్తా వద్ద కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతి ఆధ్వ ర్యంలో ప్రత్యేక వాహన తనిఖీ డ్రైవ్ నిర్వ హించారు.ఈ తనిఖీల్లో నంబర్ ప్లేట్లు లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహ నాలను పోలీసులు గుర్తించి, మొత్తం 50 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో ఎస్సై శ్యామ్ రాజ్ తో పాటు సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సం దర్భంగా సీఐ తిరుపతి మాట్లాడుతూ ప్రతి వాహనానికి తప్పనిసరిగా రిజి స్ట్రేషన్ నంబర్ ప్లేట్ ఉండాలని, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడపడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. వాహనాలకు నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోకుండా రోడ్లపై తిరిగితే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.పోలీసులు సీజ్ చేసిన వాహ నాల యజమానులు తమ వాహనాల కు నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్లు బిగించుకొని, సంబంధిత ఆర్సీ (రిజి స్ట్రేషన్ సర్టిఫికెట్) పత్రాలను తీసుకొని వచ్చిన అనంతరం నిబంధనల ప్రకా రం వాహనాలను విడుదల చేస్తామని సీఐ తిరుపతి స్పష్టం చేశారు.నంబర్ప్ లేట్లు వాహనాలను గుర్తించడానికి, నేరాల నియంత్రణకు, రోడ్డు భద్రతకు ఎంతో కీలకమని పోలీసులు పేర్కొ న్నారు. ముఖ్యంగా నంబర్ ప్లేట్లు లే కుండా వాహనాలు నడపడం వల్ల ప్ర మాదాలు జరిగినప్పుడు లేదా నేరాల కు పాల్పడిన సందర్భాల్లో వాహనాల ను గుర్తించడం కష్టతరమవుతుందని తెలిపారు.కావున కోరుట్ల పట్టణ ప్రజ లు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధన లు పాటిస్తూ, తమ వాహనాలకు తప్ప నిసరిగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసు కోవాలని పోలీసులు సూచించారు. రో డ్డు భద్రతతో పాటు పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు

రేషన్ పంపిణీలో పారదర్శకత కోసమే స్మార్ట్ కార్డులు

- పాక్స్ చైర్మన్ కోల రమేష్



రామడుగు, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) రేషన్ కంపెనీలో పారదర్శకత కోసమే ప్రజా ప్రభుత్వం స్మార్ట్ కార్డులను తీసుకొచ్చిందని రామడుగు ప్యాక్స్ చైర్మన్ కోల రమేష్ అన్నారు.మండలంలోని షానగర్, కిష్టాపూర్ గ్రామాల్లో స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమం లో మాట్లాడారు.సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన షాన గర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో బోగస్ కార్డుల అడ్డుకట్టతొ పాటు 9 రకాల సెక్యూరిటీ ఫ్యూచర్లతో పకడ్బందీగా తయారు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాల గుర్తింపు కోసం ఒకేకార్డు విధానం ప్రవేశ పెట్టడం కోసమే స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విడతలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమ న్నారు. లబ్ధిదారులు సమన్వయం తో ఉండాలని కోరారు. ప్రపంచం హెల్త్ నో ప్రభావం కొనసాగుతుందని దాని ఫలితంగా రాష్ట్రంలో కరువు ఛాయలు ఏర్పడు తున్నాయని వాటిని ఎదుర్కొనడం కోసం ప్రజలంతా అప్రమత్తతతో ఉండి ప్రతి నీటిబొట్టును కాపాడుకోవాలని కోరారు. వి బి జి రామ్ జి పథకం సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందే విధంగా గ్రామంలోని పనులను గుర్తించి గ్రామ అభివృ ద్ధికి సైతం తోడ్పడాలని కోరారు. మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవాజి హరీష్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబాలను ఆదుకోవడం కోసమే ప్రభుత్వం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్,ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం, ఉచిత సిలిండర్ పంపిణీ లాంటి అనే సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని ప్రభుత్వ పథ కాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పం చులు గునుకొండ శైలజ, వేల్పుల మల్లేశం, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ మాజీసర్పంచులు సైండ్లనర్సింగం,గునుకొండ అశోక్కుమార్, ఉపసర్పంచులు చిరుత అంజయ్యకటకం మనీష్, నాయకులు నేరెళ్ల ఆంజనేయులు, బొమ్మరవేణి తిరుపతి, రాళ్ల బండి సంతోష్ రెడ్డి,లేఖరాజు, పెంటి శంకర్, రవి జిపిఓ మహేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం: వొడితల ప్రణవ్

- విలాసాగర్ లో కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకం
- నియోజకవర్గ ఇంచార్జి సమక్షంలో నూతన కమిటీకి నియామక పత్రాల అందజేత



జమ్మికుంట, నవంబర్ 14 ప్రజాజ్యోతి జమ్మికుంట మండలంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో గ్రామ కమిటీల నియా మక ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా విలాసాగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఏర్పాటు చేశారు.జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురాం రావు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, హుజూరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.

›» నూతన కార్యవర్గం వివరాలు:

గ్రామ శాఖ అధ్యక్షుడు: రాచపల్లి శ్రీనివాస్
బీసీ సెల్ అధ్యక్షుడు: మండల ప్రశాంత్
కిసాన్ సెల్ అధ్యక్షుడు: ముంజాల తిరుపతి గౌడ్
ఎస్సీ సెల్ అధ్యక్షుడు: రాచపల్లి చిరంజీవి
ఎస్టీ సెల్ అధ్యక్షుడు: ఉండాడి రవి
మైనారిటీ సెల్ అధ్యక్షుడు: ఎండీ రఫీ
యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు: మంజుల రాజేష్

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామంలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఉండాడి కుమార్, నాయకులు నాకతి రాజు, సిరి సేటి కుమార్, కుడుతల నరేందర్, కొడారి గణేష్, రాసపెల్లి వంశీ, నెల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతకు,సామాజిక ఐక్యతకు ప్రతీక కార్తీక వన మహోత్సవం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,నవంబర్,14 ప్రజాజ్యోతి





ఆధ్యాత్మికతకు,సామాజిక ఐక్యతకు ప్రతీక కార్తీక వన మహోత్సవం అని రాష్ట్రప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శనివారం వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్తీక వన మహోత్సవంలో రాష్ట్రప్రభుత్వవిప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఆది శ్రీనివాస్‌కు ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. అనంతరం విప్ ఆంజనేయ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్రప్రభుత్వ విప్ మాట్లాడుతూ కార్తీక మాసం భక్తి, ఆధ్యాత్మిక చింతన, ధార్మిక సంప్రదాయాలకు ప్రత్యేకమైనదని, ఈ పవిత్ర మాసంలో నిర్వహించే వన మహోత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు ప్రజల మధ్య ఆత్మీయత, అనుబంధాలు, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు సమాజంలో సద్భావనను పెంపొందిస్తూ, మన సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతాయని తెలిపారు.

పిలుపునిచ్చిన రాజు.. స్పందించిన గ్రామస్తులు

- కష్టాల్లో ఉన్న కుటుంబానికి రూ.20 వేల భరోసా..!



వీణవంక, నవంబర్ 14(ప్రజాజ్యోతి) ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు తాళ్లపల్లి రాజు. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి బసవయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడింది.కుటుంబ పరిస్థితిని గుర్తించిన తాళ్లపల్లి రాజు సోషల్ మీడియా వేదికగా గ్రామస్తులు,పరిచయస్తులు,ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.ఆయన పిలుపునకు స్పందించిన పలువురు తమవంతు సహాయాన్ని అందించడంతో మొత్తం రూ.20 వేల ఆర్థిక సహాయం సమకూరింది. ఈ మొత్తాన్ని శనివారం మృతి చెందిన బసవయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐదో వార్డు సభ్యురాలు తాళ్లపల్లి పుష్పలీల, ఆరో వార్డు సభ్యుడు చేపూరి శ్రీకాంత్ గౌడ్, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాజు గౌడ్, ఉపాధ్యక్షులు రాపర్తి సతీష్ గౌడ్, రాపర్తి కొండల్ గౌడ్, తిప్పని మొగిలి గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పంజాల సది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాళ్లపల్లి రాజు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. బసవయ్య కుటుంబానికి తమవంతు సహాయం అందించగలగడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. తన విజ్ఞప్తికి స్పందించి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేను విమర్శించే అర్హత అంబటికి లేదు

- ఆర్ఎఫ్‌సీఎల్ అలైడ్ యూనియన్ అధ్యక్షుడు నెలకంటి



గోదావరిఖని, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌పై విమర్శలు చేసే స్థాయి,అర్హత అంబటి నరేష్‌కు లేదని ఆర్ఎఫ్‌సీఎల్ అలైడ్ యూనియన్ అధ్యక్షుడు,కార్పొరేటర్ నెలకంటి రాము మండిపడ్డారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల జీతాలకు సంబంధించిన సొమ్మును తన వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయించుకొని కార్మికులను మోసం చేశాడని,కాంట్రాక్టర్ నుంచి ప్రతి నెలా వేతనాలు తన ఖాతాలో వేయించుకున్నాడని నెలకంటి ఆక్షేపించారు.కార్మికుల సమస్యలు,వారి వేతనాల కోసం నిరంతరం పోరాడుతున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌పై నిందలు వేయడం తగదన్నారు.సబ్ కాంట్రాక్ట్ ఇప్పిస్తానని రూ.35 లక్షలు తీసుకున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని విమర్శించారు.బూడిద లారీలను అడ్డుకొని డబ్బులు డిమాండ్ చేశాడని, అడిగిన డబ్బులు ఇవ్వకపోవడంతోనే ఎమ్మెల్యేపై విమర్శలకు దిగుతున్నాడని ఆరోపించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కార్మికుల పేరును అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేష్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని నెలకంటి రాము సవాల్ విసిరారు. తన వద్ద ఉన్న ఆధారాలతో నరేష్ అక్రమాలను బహిర్గతం చేస్తానని హెచ్చరించారు. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసే ముందు తన వ్యవహారాలపై సమాధానం చెప్పాలని, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. కార్మికుల ప్రయోజనాల పేరుతో వ్యక్తిగత లబ్ధి పొందే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు.విలేఖరుల ఈ సమావేశంలో యూనియన్ నాయకులు వడ్లకొండ మహేందర్,కుమార్,వేణు,జగన్, రాంకీ పాల్గొన్నారు.

బొప్పాపూర్ లో బాలల దినోత్సవం



ఎల్లారెడ్డిపేట నవంబర్ 14 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామ పంచాయతీ లో గ్రామ సభ నిర్వహించడం జరిగింది బాలల హక్కులు మరి వారి రక్షణ కోసం ప్రతిజ్ఞ నిర్వహించడం మరియు పిల్లలకు స్వీట్ లు ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి వార్డ్ సభ్యులు అంగన్వాడీ టీచర్స్ మరి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఐకేపీ వి ఓ లు పాల్గొన్నారు.

ఘనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

- నెహ్రూ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి



ఎల్లారెడ్డిపేట నవంబర్ 14 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్‌లోని నెహ్రూ విగ్రహానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ మేడిపల్లి దేవానందం, వైస్ చైర్మన్ నంది కిషన్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్ని బాబులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలన్నా, గులాబీలన్నా అమితమైన ప్రేమ ఉండేదని గుర్తుచేశారు. పిల్లలతో ఎంతో ఆప్యాయంగా మెలిగే ఆయనను చిన్నారులు ముద్దుగా చాచాజీ, చాచా నెహ్రూ అని పిలుచుకునే వారని తెలిపారు. అందుకే ఆయన జన్మదినమైన నవంబర్ 14ను దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు, స్వాతంత్ర్యానంతరం దేశ తొలి ప్రధానమంత్రిగా అత్యధిక కాలం సేవలందించారని వివరించారు.బ్రిటిష్ పాలనలో ఆర్థికంగా దెబ్బతిన్న దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పంచవర్ష ప్రణాళికలకు శ్రీకారం చుట్టి,దేశ భవిష్యత్తు అని నమ్మిన నెహ్రూ వారితో ఎంతో ప్రేమగా మెలిగేవారని, ఎక్కడికి వెళ్లినా చిన్నారులను ఆప్యాయంగా పలకరించి ప్రోత్సహించేవారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో జైలులో ఉన్నప్పటికీ తన కుమార్తె ఇందిరాగాంధీకి అనేక ఉత్తరాలు రాసి చరిత్ర, సంస్కృతి, సమాజం, విజ్ఞానం వంటి అంశాలపై అవగాహన కల్పించారని గుర్తుచేశారు. ఆయన అందించిన స్ఫూర్తితో ఇందిరాగాంధీ దేశ ప్రధానిగా ఎదిగి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు దండు శ్రీనివాస్, అంతెర్ముల గోపాల్, నాయకులు గుర్రాల రాజిరెడ్డి, వంగ శ్రీకాంత్‌రెడ్డి, బాలరాజ్, రమేష్‌గౌడ్, బాలరాజు, మద్దుల శ్రీపాల్‌రెడ్డి, బందారపు మల్లారెడ్డి, గఫర్ వద్నాల వెంకటేష్, కదిరే కిరణ్ తదితరులు పాల్గొని నెహ్రూ విగ్రహానికి నివాళులర్పించారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శ


ఎల్లారెడ్డిపేట నవంబర్ 14 ప్రజా జ్యోతి



ఎల్లారెడ్డిపేట మండలంలోని బాకు ర్పల్లె గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ మాజీ సర్పంచి పడిగల రవీందర్ గుప్తా వార్డు సభ్యులు గ్రామస్తులు మరియు రాచర్ల గుండారం చెందిన కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్ కాలుకు గాయమైన విషయము తెలుసుకుని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని పరామర్శించారు.

కార్మికుల వద్దకే యూనియన్ నాయకులు

- విద్యుత్ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నాయకులు



జమ్మికుంట, నవంబర్ 14 ప్రజాజ్యోతి విద్యుత్ కార్మికుల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయడమే లక్ష్యంగా ఎన్‌పీడీసీఎల్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో జమ్మికుంటలో సెక్షన్ టు సెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనియన్ జెండా ఆవిష్కరణ.. కార్మికుల వద్దకు నాయకులు అనే నినాదంతో జమ్మికుంట పరిధిలోని వివిధ విద్యుత్ సెక్షన్లలో పనిచేస్తున్న కార్మికులను నాయకులు నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చొరవ చూపారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో యూనియన్ నాయకత్వం ఎల్లప్పుడూ అండుబాటులో ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. విద్యుత్ కార్మికులకు ఏ సమస్య ఎదురైనా రాష్ట్ర, కంపెనీ, జిల్లా స్థాయిల్లో యూనియన్ నాయకులు ముందుండి పోరాడి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే 1104 యూనియన్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.కార్మికుల గొంతుకగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ 1104 యూనియన్ కంపెనీ కార్యదర్శి సల్వాజ రమణ రావు, జిల్లా అధ్యక్షుడు తంగడ మహేందర్, జిల్లా కార్యదర్శి రంగు వెంకటనారాయణ, తలగంప రాములు, డివిజన్ అధ్యక్షుడు మోతే శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి గంగిశెట్టి శంకర్, మహేశ్, రవి, అశ్వత్ కృష్ణ పాల్గొన్నారు.



అల్సర్ నొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య



జమ్మికుంట, నవంబర్ 14 ప్రజాజ్యోతి అనారోగ్య సమస్యలతో జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జమ్మికుంట పట్టణంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని 16వ వార్డు జై భీమ్ కాలనీకి చెందిన పుల్లూరి రాధమ్మ రెండవ కుమారుడు పుల్లూరి శ్యాంమూర్తి (34) గత కొంతకాలంగా తీవ్రమైన అల్సర్ నొప్పితో బాధపడుతూ మందులు వాడుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 10న ఉదయం 9 గంటలకు పనికి వెళ్లిన శ్యాంమూర్తి, సాయంత్రం 6:30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చాడు. ఇంటి బయట కూర్చుని తన తల్లి రాధమ్మను పిలిచి, తాను గడ్డి మందు తాగినట్లు చెప్పి ఖాళీ డబ్బాను చూపించాడు. వెంటనే అప్రమత్తమైన తల్లి రాధమ్మ, అన్న నరేష్ మరియు అతని భార్య కలిసి శ్యాంమూర్తిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి, ఆ తర్వాత హనుమకొండ బాలసముద్రంలోని ఓజస్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శ్యాంమూర్తి మృతి చెందాడు. అల్సర్ నొప్పి భరించలేకే తన కుమారుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తల్లి రాధమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ

► సర్పంచ్ నాగరాజు యాదవ్



ఎల్లారెడ్డిపేట నవంబర్ 14 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోనిహరిదాస్ నగర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను హరిదాస్ నగర్ సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు గుర్కా పర శురాములు యాదవ్ అధ్వర్యంలో పంపిణీ చేయడం చేశారు.

లబ్ధిదారుల జాబితా... 1. వడ్డెర శేఖర్37500 2. వట్టెల20000 3. వట్టెల జ్యోతి26000 4. దర్ర జమున23000 5. వట్టెల10000 6. వట్టెల రజిత 22500 7. జడల బబయి60000 8. తెడ్డు ఎల్లయ్య24000 9. బొల్లు శంకర్25000 మొత్తం సభ్యులందరికీ 248000/-రూపాయల చెక్కులను ఈరోజు అందించడం జరిగింది దీనికి సహకరించిన సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి మరియు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి సర్పంచ్ ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గురక పరశురాములు ఉప సర్పంచ్ గుమ్మడి డైరెక్టర్ బొల్లు గంగయ్య , తిప్పర వేణి ఎల్లం , వంగ మల్లారెడ్డి , పాతూరి వెంకట్ రాజిరెడ్డి, పులి దేవయ్య, చీకట్ల నారాయణ, ఉప్పుల రాజు, వట్టెల రవి పాల్గొన్నారు.

ప్రగతిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

రామగిరి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): సెంటినరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలు నిర్వహించగా చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తుకు పునాదులని, విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల రక్షణ, ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక గ్రామసభ



కొనరావుపేట, నవంబర్. 14 (ప్రజాజ్యోతి) బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో బాలల రక్షణ, పోషణ, ఆరోగ్యం, పారిశుధ్యం తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివరించారు.అలాగే బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాలలకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగం శ్రీహరి, ఉపసర్పంచ్ లంబ రాజు, వార్డు సభ్యులు తాళ్లపెల్లి మధు, వంగపల్లి శిరీష, ఈర్ల నాగలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణతో ఉపాధి అవకాశాలకు బాట

♦ సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి తరగతులు ప్రారంభం



రామగిరి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): మహిళలు, నిరుద్యోగ యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసేందుకు సింగరేణి సేవా సమితి అండగా నిలుస్తోంది. ఇందులో భాగంగా సెంటినరీ కాలనీలోని సేవా భవన్‌లో టైలరింగ్, మగ్గం వర్క్స్, జ్యూట్ బ్యాగుల తయారీ తదితర విభాగాల్లో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్, అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావు, సేవా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. శిక్షణ ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను ఉపాధి అవకాశాలుగా మలుచుకోవాలని సూచించారు.సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకే పరిమితం కాకుండా పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు సైతం సేవా సమితి శిక్షణ అందిస్తోందని తెలిపారు. గతంలో శిక్షణ పొందిన పలువురు మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా నిలదొక్కుకోవడం ఈ కార్యక్రమాల ఫలితాలకు నిదర్శనమన్నారు. ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగం ఇన్‌చార్జి పి.రాజేశం, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ టి.ప్రీతి, సేవా కార్యదర్శి ఆర్.ఉమాదేవి, సమన్వయకర్త కె.సుధాకర్, సేవా సభ్యులు, శిక్షకులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో బాల గ్రామసభ

♦ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్



ఎల్లారెడ్డిపేట నవంబర్ 14 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపెల్లిలోనిప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, వసతుల గురించి వివరించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.అదేవిధంగా గ్రామంలోని బీసీ హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులు కోరగా, వారం రోజుల క్రితమే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కలిసి హాస్టల్ సమస్యలను వివరించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే హాస్టల్‌లో అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు.అలాగే బీసీ హాస్టల్‌లో జనగామ గణేష్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయనున్న వాటర్ ప్లాంట్‌ను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు ఆది మల్లయ్య అందే దేవరాజ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, యువకులు, రైతులు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

పేదల రేషన్ బియ్యంతో వ్యాపారం

- కిలో రూ.20కి కొనుగోలు.. రూ.30కి విక్రయం
- వాసవి రైస్ మిల్ యజమాని రిమాండ్‌కు తరలింపు
- గతంలోనూ రూ.4.16 కోట్ల ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం కేసులో నిందితుడు



వీణవంక, నవంబర్ 14(ప్రజాజ్యోతి) పేదలకు ప్రభుత్వం ఉచితంగా అందించే ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి, వ్యాపారం చేస్తున్న రైస్ మిల్ యజమానిని వీణవంక పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 5వ తేదీన కోరుకల్ గ్రామంలోని ఎంఎస్ వాసవి ఎంటర్‌ప్రైజెస్ వద్ద హైదరాబాద్‌కు చెందిన ఈ టీ ఎఫ్ అధికారులు అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అశోక్ లేలాండ్ వాహనం (ఏపీ -09-టీ ఏ -9411)లో అక్రమంగా తరలిస్తున్న 23.80 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.విచారణలో వాహన డ్రైవర్ కుర్ర తిరుపతి వివిధ గ్రామాల నుంచి కిలో రూ.20 చొప్పున పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, కోరుకల్ గ్రామానికి చెందిన వాసవి రైస్ మిల్ యజమాని నార్ల వెంకటేశ్వర్లుకు కిలో రూ.25 చొప్పున విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. అనంతరం వెంకటేశ్వర్లు ఆ బియ్యాన్ని కోళ్ల ఫారాలకు కిలో రూ.30 చొప్పున విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.ఈకేసులో నిందితుడు నార్ల వెంకటేశ్వర్లును నవంబర్ 13న వీణవంక పోలీసులు అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కాగా, గతంలోనూ వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వానికి చెందిన 12,914.83 క్వింటాళ్ల ధాన్యం, విలువ రూ.4,16,83,097 దుర్వినియోగం, మోసం, నిత్యావసర వస్తువుల చట్ట ఉల్లంఘనకు సంబంధించిన కేసులో నార్ల వెంకటేశ్వర్లు నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఇదే తరహా అక్రమాలకు పాల్పడుతున్నేపథ్యంలో ప్రస్తుత కేసులో అతడిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి విక్రయించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి హెచ్చరించారు.

విద్య,ఆరోగ్యం,బాలల హక్కులపై చర్చ

■ కమ్మరిఖాన్ పేటలో ఘనంగా బాలల గ్రామసభ



ధర్మారం, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): ధర్మారం మండలం కమ్మరిఖాన్ పేట గ్రామంలో బాలల దినోత్సవం సందర్భంగా శనివారం సర్పంచ్ ఇరుగురాల మహేష్ అధ్యక్షతన ప్రత్యేక బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సమస్యలు,విద్య, ఆరోగ్యం,పోషకాహారం,హక్కులు,భద్రతపై చర్చించారు.బడిఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని,మధ్యాహ్నభోజనంలో నాణ్యత పాటించాలని తీర్మానించారు. బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం రోజున బాలల గ్రామసభ నిర్వహించాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, వీవోఏలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నెహ్రూ ఆశయ సాధనకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలి

► రామగుండం ఎంమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): తొలి ప్రధానమంత్రి,ఆధునిక భారత నిర్మాణ శిల్పి దివంగత జవహర్‌లాల్ నెహ్రూ ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్త కృషి చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ విజ్ఞప్తి చేశారు.శనివారం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జవహర్ నగర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహం వద్ద జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని,స్వాతంత్ర్యం అనంతరం దేశ అభివృద్ధికి పునాదులు వేసి ఆధునిక భారత నిర్మాణానికి విశేష కృషి చేశారని కొనియాడారు.ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, శాస్త్రీయ దృక్పథం, సమానత్వ భావనలకు నెహ్రూ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. నెహ్రూ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు ఎండి ముస్తఫాఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య,కార్పొరేటర్లు గట్ల రమేష్, నెలికంటి రాము,ధూళికట్ట సతీష్,దొంతుల శ్రీనివాస్,దాసరి సాంబమూర్తి,నాయకులు బొంతల రాజేష్,దీటి బాలరాజు,మారెల్లి రాజిరెడ్డి, తానిపర్తి గోపాల్ రావు,సన్నీ భాయ్, చుక్కల శ్రీనివాస్,కొమ్ము వేణు,గడ్డం శ్రీనివాస్,తిప్పారపు శ్రీనివాస్,గుంటేటి రాజేష్,మెంటం ఉదయ్ రాజ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు

- మార్గదర్శి విద్యానికేతన్ లో బాలల దినోత్సవ వేడుకలు



కోనరావుపేట,నవంబర్. 14(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం కొలనూర్ లోని మార్గదర్శి విద్యానికేతన్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల సందడి నెలకొంది. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల లో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు వివిధ దేశాల సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ తరగతి గదుల్లో ఉపాధ్యాయుల బోధనా విధానం, బాధ్యతలు, విద్యార్థుల పట్ల వారి పాత్రను ప్రదర్శించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో కార్యక్రమాల్లో పాల్గొనడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మండల చిరంజీవి మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారని వివరించారు. ఉపాధ్యాయుల కృషి, మార్గదర్శకత్వంతోనే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకోగలుగుతారని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కొలకాని రాజేందర్ తల్లి ప్రథమ వర్ధంతికి హాజరై నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్



జమ్మికుంట, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతినగర్‌లో సీనియర్ పాత్రికేయులు కొలకాని రాజేందర్ తల్లి ప్రథమ వర్ధంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దివంగత మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొలకాని రాజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొలుగురి సురేష్, మంద రాజేష్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దీక్షిత్, స్థానిక ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, కాలనీవాసులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

గ్రామీణ యువతకు ఐదు రకాల ఉచిత శిక్షణ

- రాబోయే మూడు నెలల్లో యూనియన్ RSETI ఆధ్వర్యంలో కార్యక్రమాలు
- 18 నుంచి 49 ఏళ్లలోపు వారికి అవకాశం

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 14, ప్రజాజ్యోతి:గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు,మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలక్ష్యంతో యూనియన్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (RSETI) పెద్దపల్లి ఆధ్వర్యంలో రాబోయే మూడు నెలల్లో ఐదు రకాల ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా కుట్టు మిషన్, జూట్ బ్యాగుల తయారీ,పుట్టగొడుగుల పెంపకం,బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ ద్వారా అభ్యర్థులు నైపుణ్యాలను పెంపొందించుకుని సొంతంగా వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా స్వావలంబన సాధించవచ్చని పేర్కొన్నారు.శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 18 నుంచి 49 సంవత్సరాల మధ్య ఉండాలని, కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు.ఆసక్తి గలవారు నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, పదో తరగతి ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్ బుక్ జిరాక్స్ ప్రతులతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలు, దరఖాస్తు విధానం కోసం రంగంపల్లి కోర్టు సమీపంలోని మైత్రి కిచెన్ రెస్టారెంట్ పక్కన ఉన్న యూనియన్ RSETI కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. వివరాలకు 9392221907 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని డైరెక్టర్ తెలిపారు.

అర్హత లేకుండానే అల్లోపతి వైద్యం

- వీణవంకలో నకిలీ వైద్యుడిపై పోలీసుల కేసు నమోదు
- ఎంబీబీఎస్ చదవకుండానే క్లినిక్ నిర్వహణ.. రోగులకు మందుల సూచనలు
- అధికారుల తనిఖీల్లో వెలుగులోకి అక్రమ వైద్యం



వీణవంక, నవంబర్ 14(ప్రజాజ్యోతి)వైద్య వృత్తికి అవసరమైన అర్హత లేకుండానే క్లినిక్ నిర్వహిస్తూ, అమాయక ప్రజలకు అల్లోపతి వైద్యం అందిస్తున్న వ్యక్తిపై వీణవంక పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఇటువంటి అక్రమ వైద్య విధానంపై అధికారులు చర్యలకు ఉపక్రమించారు. వివరాల్లోకి వెళితే..వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న కేబీ క్లినిక్‌లో మహమ్మద్ అన్వర్ పాషా ఎంబీబీఎస్ అర్హత లేకుండానే రోగులకు అల్లోపతి వైద్యం అందిస్తూ, మందులు సూచిస్తున్నట్లు 2025 డిసెంబర్ 23న తెలంగాణ మెడికల్ కౌన్సిల్, డ్రగ్ కంట్రోల్ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో గుర్తించారు.ఈ వ్యవహారంపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ దండెం లాలయ్య కుమార్ ఫిర్యాదు చేయడంతో నవంబర్ 13, 2026న వీణవంక పోలీస్ స్టేషన్‌లో మహమ్మద్ అన్వర్ పాషాపై కేసు నమోదు చేశారు. ఈ మేరకు తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి వెల్లడించారు.అర్హత లేని వైద్యుల చేతుల్లో చికిత్స చేయించుకుని ప్రజలు తమ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దనే హెచ్చరికలు ఈ ఘటనతో మరోసారి ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

దుబ్బమల్లికార్జున జాతరకు ప్రణవ్ ప్రత్యేక దృష్టి

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి



జమ్మికుంట, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రసిద్ధ శ్రీ దుబ్బమల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించనున్న కల్యాణోత్సవం,జాతర మహోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామివారి జాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తాగునీరు, నీడ, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులకు సూచించారు. స్వామివారి కల్యాణోత్సవం,జాతరను వైభవంగా నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

11 ఏళ్ల నిరంతర సేవకు అరుదైన గౌరవం

- మేడి సురేష్‌కు ప్రతిష్ఠాత్మక గౌరవ డాక్టరేట్ ప్రదానం

ముస్తాబాద్, నవంబర్ 14(ప్రజా జ్యోతి):సామాజిక సేవా రంగంలో గత 11 సంవత్సరాలుగా నిరంతరంగా విశేష సేవలందిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న ముస్తాబాద్ మండల్ గూడెం గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు మేడి సురేష్‌కు అరుదైన గౌరవం లభించింది. ఆయన సేవలను గుర్తిస్తూ ఢిల్లీకి చెందిన మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండేషన్ ప్రతిష్ఠాత్మకమైన గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.సామాజిక సేవా రంగంలో మేడి సురేష్ అందించిన విశేష సేవలు,సమాజం పట్ల ఆయనకున్న బాధ్యత,ప్రజా సంక్షేమం కోసం గత 11 సంవత్సరాలుగా చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఢిల్లీలో మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్‌కు చెందిన డాక్టర్ చంద్రపాల్ చేతుల మీదుగా మేడి సురేష్ గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకున్నారు.తెలంగాణ రాష్ట్రంతరఫున సామాజిక సేవా విభాగంలో ఆయనకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం విశేషం.సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, నిరుపేదలు, అవసరమైన వారికి తన వంతు సహాయ సహకారాలు అందించడం వంటి సామాజిక బాధ్యతలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందజేశారు.ఎలాంటి స్వార్థం ఆశించకుండా సమాజానికి ఉపయోగపడాలనే సంకల్పంతో ఆయన సాగిస్తున్న సేవా ప్రయాణానికి ఈ పురస్కారం ఒక ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.సామాజిక సేవ అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యత అనే భావనతో మేడి సురేష్ గత 11 సంవత్సరాలుగా తన సేవలను కొనసాగిస్తున్నారు.ఆయన అందిస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ రూపంలో గుర్తింపు లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, వ్యక్తిగత విజయాల కంటే సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని,అటువంటి సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ గౌరవం మేడి సురేష్‌కు మరింత ప్రోత్సాహాన్ని అందించడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు స్ఫూర్తినిస్తుందని ఆకాంక్షించారు. 11 ఏళ్ల సామాజిక సేవా ప్రయాణానికి లభించిన ఈ గౌరవ డాక్టరేట్ తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ సమాజ సంక్షేమం కోసం మరింత అంకితభావంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని మేడి సురేష్ తెలిపారు.



శాతవాహన యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ బాలుర చదరంగం పోటీలు ప్రారంభం



కరీంనగర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): కరీంనగర్‌లోని భగత్‌నగర్ జీనియస్ చెస్ (ఏసీ) అకాడమీలో శాత వాహన విశ్వవిద్యాలయం పరిధిలోని ఇంటర్ కాలేజీ బాలుర చదరంగం పోటీలు శనివారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ పోటీల్లో వివిధ కళాశా లలకు చెందిన 50 మంది క్రీడాకారులు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా సిరిసిల్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడీ జి. శ్రీధర్ రావు మా ట్లాడుతూ చదరంగం ఆటతో విద్యార్థుల్లో మేధాశక్తి, ఏకాగ్రత పెరు గుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలోనూ రాణిం చాలని సూ చించారు. పోటీలను మంచి వాతావరణంలో నిర్వహిస్తున్న జీని యస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్‌ను అభినందించారు. అనంతరం జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్, సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడు తూ తెలంగాణకు చెందిన చదరంగం క్రీడాకారులు ప్రపం చస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు చద రంగం క్రీడను సద్వినియో గం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్య త్తులో ఉద్యోగ, ఇతర రంగా ల్లో క్రీడాకారులకు లభించే రిజర్వేషన్ అవకాశా లను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి మునువార్, పీడీలు కె. దినేష్, జి. హనుమంతరెడ్డి, రాజు, శ్రీనివాస్, చెస్ డెమోక్రటిక్ సంయుక్త కార్యదర్శులు కంకటి సృజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, చీఫ్ ఆర్బిటర్ తరుణ్, ఆర్బి టర్లు అభిరామ్, వినీల, పలువురు చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



కరీంనగర్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బాలా జీనగర్, శ్రీనిధి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ లయన్ మోరా భద్రేశం అధికారిక పర్యటన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. క్లబ్ పాథలాజికల్ ల్యాబ్‌లో నూతన యూరిన్ అనలైజర్ యంత్రాన్ని ప్రారం భించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత మధు మేహ నిర్ధారణ శిబిరం నిర్వహించి అవగాహన కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం రుక్మాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాలలో బాలల దినోత్సవవేడుకల్లో పాల్గొని, విద్యార్థుల తల్లిదండ్రుల సౌక ర్యార్థం ఏర్పాటు చేసిన 10 సిమెంట్ బెంచీలను ప్రారంభించారు. జ్యోతిన గర్‌లోని లయన్స్ క్లబ్ వాటర్ ప్లాంట్‌ను సందర్శించి, కేవలం రూ.5కే 20 లీటర్ల శుద్ధి చేసిన తాగునీరు అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ సంద ర్భంగా వినియోగదారులకు 50 వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్ మాల్లో పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ హన్మాండ్ల రాజిరెడ్డి, క్లబ్ అధ్యక్షులు ఎం. గంగాధర్, బి. రాజయ్య, రీజియన్ చైర్‌పర్సన్ బి. సరళ, జోన్ చైర్మన్ వి. సంతోష్‌రెడ్డి, పర్యటన కోఆర్డినేటర్ డి.రాజయ్య తదితర లయన్స్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. ఆరోగ్యం, విద్య, తాగునీటి రంగాల్లో సేవా కార్యక్రమా లను కొనసాగిస్తున్న రెండు క్లబ్‌ల సభ్యులను జిల్లా గవర్నర్ అభినందించారు.

మహిళలకు ఉద్యోగాల జాతర.. ఈ నెల 22న మెగా జాబ్ మేళా!

- ఎలక్ట్రానిక్స్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు
- నెలకు రూ.21,851 గ్రాస్ వేతనం
- ఉచిత ఏసీ బస్సు, భోజన వసతి
- పోస్టర్ ఆవిష్కరించిన బీసీజేసీ చైర్మన్ దాసరి ఉష



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 14, ప్రజా జ్యోతి: ఉద్యోగాల కోసం ఎదురుచూ స్తున్న నిరుద్యోగ మహిళలకు పెద్దపల్లి లో మెగా జాబ్ మేళా ద్వారా ఉపాధి అ వకాశాలు అందుబాటులోకి రానున్నా యి.సురక్ష మ్యాన్‌పవర్ సర్వీసెస్, ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ సంయుక్త ఆధ్వ ర్యంలో ఈ నెల 22న ఆదివారం పెద్దప ల్లిలో భారీ ఉద్యోగమేళా నిర్వహించను న్నారు. హైదరాబాద్‌లోని కొంగరక లాన్ ప్రాంతంలో ఉన్న ప్రముఖ ఎల క్ట్రానిక్స్ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిం చేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ జాబ్ మేళాకు సంబంధిం చిన పోస్టర్‌ను శనివారం పెద్దపల్లి జిల్లా బీసీజేసీ చైర్మన్ దాసరి ఉష ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థికంగా స్వావ లంబన సాధించేలా ఇటువంటి కార్య క్రమాలు దోహదపడతాయని అన్నా రు. అర్హత కలిగిన నిరుద్యోగ మహిళ లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చే సుకోవాలని కోరారు.పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డి గ్రీ, బీటెక్ పూర్తి చేసిన 18 నుంచి 45 ఏ ళ్లలోపు మహిళలు ఈ ఉద్యోగ మేళాకు అర్హులని నిర్వాహకులు తెలిపారు. ఎం పికైన వారికి నెలకు రూ.21,851 గ్రా స్ వేతనం, చేతికి రూ.17,650 చెల్లిం చనున్నట్లు వెల్లడించారు. హైదరా బాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి ఉచిత ఏసీ బస్సు సౌకర్యంతో పాటు రెండు పూటలా భోజనం, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించను న్నట్లు పేర్కొన్నారు.

జాబ్ మేళా వేదిక:
సింధూర ఐటీఐ కళాశాల, శాంతిన గర్, పెద్దపల్లి.ఆసక్తి గల మహిళలు ముందుగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసు కోవాలని నిర్వాహకు లు సూచిం చారు. రిజిస్ట్రేషన్, ఇతర వి వరాల కోసం 9240954734 నంబ ర్‌ను సంప్రదించాలని కోరారు. రిజిస్ట్రేషన్ సమయం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుం దని తెలిపారు.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్:
https://in.bigin.online/org60094690728/forms/dasari-usha

అజ్మీరా తండాలో వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి
- మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య



కోనరావుపేట,నవంబర్. 14(ప్రజాజ్యోతి) రైతులకు మద్దతు ధర కల్పించ డంతో పాటు, వారు పండించిన ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసు కోవాలని కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య సూచించారు.కోనరావుపేట మండలం అజ్మీరా తండా గ్రామంలో ఐకెపి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై సింగిల్ విండో చైర్మన్లు బొమ్మెన భాస్కర్ రావు చేపూరి గంగాధర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచిం చారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ నిబం ధనల ప్రకారం విక్రయించుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రంలో అవస రమైన ఏర్పాట్లు చేసి, రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని నిర్వాహ కులకు సూచించారు. రైతులు ధాన్యం విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసు కురావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అజ్మీరా తండా సర్పంచ్ అజ్మీరా జయరాం, మండల అధ్యక్షుడు మానుక సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా,గ్రామ శాఖ అధ్యక్షుడు అజ్మీరా మోహన్, మార్కెట్ కమిటీ డైరె క్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, వార్డు సభ్యులు, రైతులు, హమాలీలు, ఏపీఎం, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో లారీ ఢీకొని యువకుడు మృతి

- వెనక్కి తీస్తుండగా ప్రమాదం
- బ్రాహ్మణపల్లికి చెందిన 26 ఏళ్ల అనిల్ దుర్మరణం



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 14, ప్రజా జ్యోతి: వ్యవసాయ మార్కెట్ యార్డులో లారీని వెనక్కి తీస్తున్న క్రమంలో జరి గినప్రమాదం ఓ యువకుడి ప్రాణాలను బలిగొంది. డ్రైవర్ నిర్లక్ష్యం, అజాగ్రత్త తో లారీ వెనుక ఉన్న యువకుడిని ఢీకొ నడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషాద ఘటన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు లో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పెద్దపల్లి పట్టణ పోలీసుల వివరాల ప్రకారం.. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సిద్ధ అనిల్ (26) లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్ర వారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏపీ 16 టీఈ 6198 నంబరు గల లారీని డ్రైవర్ వెనక్కి తీస్తున్నాడు. ఈ క్రమంలో లారీ వెనుక ఉన్న అనిల్‌ను గమనించకుండా నిర్లక్ష్యంగా నడపడంతో లారీ అత నిపై నుంచి వెళ్లింది. దీంతో తీవ్ర గాయాలపాలైన అనిల్ అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి ఇంకా వివాహం కాలేదు. అతని తల్లి గట్టమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దపల్లి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సాయి మణికంఠ స్కూల్‌లో బాలల సందడి

- నెహ్రూ జయంతి సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు

ధర్మారం, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): ధర్మారంలోని సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్‌లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటా నికి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సైతం ప్రత్యేకంగా అభినందించి ప్రోత్సహించా రు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు క్రీడలు, క్రమశిక్షణ, నైతిక విలువల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్ గ్లోబల్ స్కూల్ లో ఘనంగా బ్రెయిన్ వేవ్ ఎక్స్ పో



ధర్మారం, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): ధర్మారం మండల కేంద్రంలోని ఆల్ఫోర్స్ గ్లోబల్ స్కూల్ లో బాలల దినో త్సవాన్ని పురస్కరించుకొని బ్రెయిన్ వేవ్ ఎక్స్ పో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఎక్స్ పోను ప్రారంభించారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.వీణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు రూపొందించిన వివిధ సైన్స్ నమూనాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాజెక్టులు, గణిత నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా విద్యా ర్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటకాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





కరీంనగర్ టౌన్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి) కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలనువిద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. భారత దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉదయం మధ్యా హ్నం రెండు విడతలుగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఉదయం నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇతర సిబ్బం ది పాత్రలను పోషించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహిస్తూ, పాఠశాల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత ప్రవర్తన మరియు నిర్వహణా సామర్థ్యాలను పెంపొందించే ప్రయత్నం చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థులు నృత్యాలు, పాటలు, ప్రసంగాలు తదితర కళారూపాల ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారు. చిన్నారుల ఆటపాటలు, సృజనాత్మక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, సృజనాత్మకత మరియు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గున్నాల అర్పన విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమష్టి కృషితో బాలల దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

మహిళాఆత్మహత్య... వేధింపులు కారణం అని ఫిర్యాదు



వేములవాడ, నవంబర్ 14, ప్రజా జ్యోతి వేములవాడపట్టణంముదిరాజ్ వీధికిచెందినవేములశ్రీలతభర్తరాజు వయసు 35 సంవ త్సరాలు కులం ముదిరాజ్ ప్రైవేట్ స్కూల్‌నందు టీచర్ గా పని చేస్తుంది. గత కొన్ని రోజులుగా ఆమెకు ఫోన్లో పరిచయమైన వ్యక్తి తన కోరిక తీర్చాలని లేక పోతే అంద రికీ ఇట్టి విషయం చెప్పి పరువు తీస్తానని మానసికంగా వేధించ డం వలన అట్టి వేధింపులు భరించలేక తేదీ 13-11-2026రోజున సాయంత్రం ఏడుగంట లకుఇంట్లోఎవరులేనిసమయంలో ఇంటి లోపల ఫ్యాన్ కు చీర తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలి భర్త ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్ళగా మృతురాలికి ఇద్దరు కొడుకులు సంతానమని మృతురాలి తల్లి ఉప్పల చంద్రమ్మ,భర్త. రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసివిచారణప్రారంభించినామని వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్,బి.వీరప్రసాద్ తెలిపినారు.

బాల్య వివాహాల నిర్మూలన మనందరి బాధ్యత



మంథని, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): బాల్యవివాహాలు జరగకుండా చూస్తూ బాల్యవివాహాల నిర్మూలనకు మనందరం బాధ్యత వహిస్తామని కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్యయాదవ్ అన్నారు. మంథని మండలం కన్నాల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లో బాల గ్రామ సభ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలని గ్రామంలోని ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని బాల్య వివాహాలు జరగకుండా నిరోధించాలని ప్రజలను కోరారు. పిల్లలు ఎదుగుదలకు పిల్లలకు తోడ్పడే పోషకాహారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడికి సూచించడం జరిగింది. పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని ఆశ వర్కర్ కు సూచించారు. యువత గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కీర్తన, ముసుకుల కృష్ణవేణి, చంద్ర పద్మ, రామగిరి సంపత్, పంచాయతీ కార్యదర్శి కేశెట్టి మధుకర్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్, మహిళ గ్రూపు సభ్యులు, గ్రామస్తులు సుధాకర్ సదయ్య రాములు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

వరి కోనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు అవుతున్న ప్రారంభం కానీ కాంటాలు



కాల్వ శ్రీరాంపూర్ నవంబర్ 14 (ప్రజాజ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి .20 రోజులు గడుస్తున్న వరి ధాన్యం కాంటాలు పెట్టడం లేదని బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ. వరి కాంటాలు పెట్టనిది కొనుగోలు కేంద్రాలను ఎందుకు ప్రారంభించినట్లు అని వారు ప్రశ్నించారు. రైతుల పరిదల కిరాయి ఎక్కువ అవు తున్నయని. రైతుల దుస్థితిని అర్థం చేసు కొని .వెంటనే వరి కాంటాలు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల తో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో .టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గీర్వాణి విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



చొప్పదండి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో శనివారం పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14 న జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పుర స్కరించుకొని బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని చెప్పారు. నెహ్రూ కు పిల్లలు అంటే ఎంతో ఇష్టమని,అందుకే ఆయనను చాచా నెహ్రూ అని కూడా పిలుస్తారని అన్నారు.పిల్లలు మన దేశ భవిష్యత్తుకు బలమైన పునాది వంటి వారని, ప్రతి చిన్నారికి మంచి విద్య ప్రేమ, రక్షణ లభించాలని, పిల్లలు తమ బాల్యాన్ని ఆనందంగా గడుపుతూ మంచి విలువలు నేర్చుకోవాలని చెప్పారు. పిల్లలే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా తమ ప్రతిభను చాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కొండ కిరణ్ కుమార్, పాఠశాల కోఆర్డినేటర్ లు సిరిపురం శ్రీనివాస్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు గొజ్జుల గంగారెడ్డి కి సముచిత గుర్తింపు కల్పించాలి!



వేముల వాడ, నవంబర్, 14: ప్రజాజ్యోతి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేముల వాడ మండలం లోని నమిలి గుండు పల్లికి చెందిన గుజ్జుల గంగారెడ్డిగత40సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలోనే కొనసాగుతూ,పార్టీసిద్ధాంతాలకు కట్టుబడి, ఎలాంటి ఇతర పార్టీల వైపు వెళ్లకుండా బీజేపీ జెండానే తన రాజకీయ ప్రయా ణంగా భావించి నిరంతరం పని చేస్తున్న నాయకుడు గుజ్జుల గంగారెడ్డిని గుర్తించాలి అయన సన్నిహితులు మరియు ప్రజలు కోరుచున్నారు. ఇన్ని సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఇప్పటివరకు ఎలాంటి పదవులు ఆశించకుండా, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ వస్తున్నారు. గతంలో నక్సలైట్ల బెదిరింపులు ఎదురైనప్పటికీ, ఏమాత్రం భయపడకుండా ప్రజల మధ్య ఉంటూ, ప్రజలకు అండగా నిలుస్తూ, పార్టీ కోసం ధైర్యంగా పోరాటం చేసిన నాయకుడు గుజ్జుల గంగారెడ్డి. ఇంతటి సుదీర్ఘ రాజకీయ అనుభవం, పార్టీ పట్ల అంకితభావం, నిబద్ధత కలిగిన నాయకుడిని పార్టీ అధిష్ఠానం గుర్తించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. రాబోయే రోజుల్లో గొజ్జుల గంగారెడ్డి కి జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో సముచితమైన ఉన్నత పదవిని కల్పించి, ఆయన సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ అధిష్ఠానాన్ని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాం. పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడికి తగిన గుర్తింపు రావాలి అనేదే వేములవాడనియోజకవర్గప్రజలు, పార్టీ అభిమానుల ఆకాంక్ష.

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

- **సర్పంచ్ ఎలుక అంజనేయులు**

తిమ్మాపూర్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామం లో శనివారం బాలల హక్కులు భవిష్యత్తుపై అవగాహన కల్పించేందుకు భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు ఆధ్వర్యంలో బాలల సభను నిర్వహించడం జరిగింది. బాలల హక్కులు, విద్యా ప్రాముఖ్యత, ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం, బాలల భద్రత, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి



ముఖ్యమైన అంశాలపై చర్చించడం జరిగింది అనంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్ పంపిణి చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులుమాట్లాడుతూ నేటిబాలలే రేపటి భావి భారత పౌరులని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం, సురక్షితమైన వాతావరణం కల్పించడం మనందరి బాధ్యత అని పిల్లల్లో నాయకత్వలక్షణాలు,ప్రశ్నించే తత్వం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో బాలల సభలు కీలక పాత్ర పోషిస్తాయని,గ్రామంలోని ప్రతి చిన్నారి చదువులో రాణిస్తూ, ఆరోగ్యంగా ఎదుగుతూ, ఉన్నత లక్ష్యాలను సాధించేలా గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు బోయిని శంకరయ్య కనపర్తి చంద్రశేఖర్ సెక్రటరీ శ్రీధర్ గంగారపు అశోక్ మరియు చక్రం ఎల్లయ్యకోత్వాల కిరణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.